
# కథ





# నీ వెనకే నేను

కొమ్మూరి రవికిరణ్

సర్రున కారు దూసుకొచ్చి రాజమండ్రి స్టేషన్ ముందు ఆగింది. ఒక్క సారిగా ఆగే సరికి కొంచెం ముందుకు తూలింది ప్రతిమ.

''అబ్బా...ఏంటండీ డ్రైవింగ్? కాస్తుంటే దెబ్బ తగిలేది'' మందలింపుగా అంది ప్రతిమ. డ్రైవింగ్ సీట్లో వున్న ప్రకాష్ నిర్లక్ష్యంగా నవ్వి ''తగల్లేదు కదా? రైలు ఇంకో రెండు నిమిషాల్లో వచ్చేస్తుంది దిగు..దిగు...'' అన్నాడు.

''ఉండండి....నా బ్యాగ్'' అని వెనక సీట్లో ఎయిర్ బ్యాగ్ తీసుకుని దిగబోయింది. ''ఇదిగో టికెట్'' అని టికెటిచ్చి, ''నన్ను వదిలి వెళ్తున్న ఫీలింగ్ ఎక్కడా కనపడట్లేదు. చాలా ఆనందంగా వున్నట్లున్నావ్'' గిల్లుతున్నట్లుగా అడిగాడు.

భర్త మాటలు అలవాటయినా, ఆమె మనసు దెబ్బ తినక మానలేదు.

''పంపించినట్లే పంపించి ఇలా వంకరగా మాట్లాడితేనే, ఎక్కడకు వెళ్లలన్నా భయం మీతో. ఊరూ లేదు ఏం లేదు ఇంటికి వెళ్లిపోదాం పదండి'' అని కార్లో కూర్చుని డోర్ వెయ్యబోయింది.

''ఏయ్...నేనేదో సరదాగా అన్నాను. అమెరికా నుంచి చాలా ఏళ్ల తర్వాత మీ అక్క వస్తోంది కదా... ఆ సంతోషంలో....''

''అయితే...మీరూ మీ ఫ్రెండ్స్‌తో ట్రిప్ వేసుకుంటారు. నేనెప్పుడైనా ఏమైనా అన్నానా?'' దూకుడుగా అంది ప్రతిమ.

''అలా.....నేను వెళ్లిపోయినా నీకు ఆనందమేగా? కొన్నాళ్లయినా నా పీడ వదిలిందని'' వ్యంగంగా నవ్వుతూ అన్నాడు.

ఛర్రున కోపం వచ్చింది ప్రతిమకి. ''చచ్చినా ఊరెళ్లను. నా బ్రతుకింతే...''

''సారీ...సారీ..త్వరగా దిగు రైలొచ్చేసింది.''

''మీరీ జన్మలో మారరండి....'' విసురుగా కారు దిగి, వడి వడిగా ప్లాట్‌ఫారం దగ్గరకు చేరింది.

ఈ లోపు రైలు పూర్తిగా ఆగింది.

ముందుగా రిజర్వు చేయించుకుంది కాబట్టి, ప్రతిమ త్వరగా తన ఎక్కాల్సిన కంపార్ట్‌మెంటు వెతుక్కుని ఎక్కింది.

ప్రతిమ ఎక్కగానే రైలు కదిలింది.

''హమ్మయ్య'' అని ఊపిరి పీల్చుకుని, కంపార్టుమెంటులో చూసేసరికి నీరసం వచ్చింది. కంపార్టుమెంటులో జనం మోస్తరుగా ఉన్నా ఖాళీగా వున్న చోటల్లా పడకేసారు చాలా మంది. తన సీటు ఎక్కడుందో చూసుకుంటూ వెళ్లి చూసేసరికి, ఇంకా నీరు కారిపోయింది. తనకి రిజర్వు చేయబడ్డ సీటే గాక మొత్తం బెర్తంతా ఆక్రమించుకుని పడుకుంది ఓ పెద్దావిడ.

రైలు వేగం అందుకుంది. ఆమెనెలా లేపాలో అర్థం కాక సంకోచిస్తూ నిలబడింది ప్రతిమ.

''ఫర్వాలేదు....ఇక్కడ కూర్చోవచ్చు'' అని వినపడిన వైపు చూసింది. ఆమెకు కాస్త వెనకాల కిటికీ పక్కన కూర్చుని వున్నాడు ఒకతను. అతని ఎదురుగా సీటు ఖాళీగా వుంది. ప్రతిమకి ఏం చెయ్యాలో తెలీక దిక్కులు చూస్తోంది.

మళ్లీ అన్నాడతను, ''అలా ఎంత సేపు నిలబడ్డం? ఫర్వాలేదు...'' అని చెయ్యి చూపించాడు.

ఆలోచిస్తే వచ్చే స్టేషన్లో అది కూడా దొరకదేమోనని, ప్రతిమ మెల్లిగా కదిలి అతని ఎదురుగా వున్న సీట్లో కూర్చుని, బ్యాగు బెర్తు కిందకు తోసింది.

"కంఫర్టబుల్‌గా వుందా?"

ప్రతిమ తలెత్తి నవ్వుతూ అడుగుతున్న అతన్ని చూసి ఆలోచిస్తూ ముఖం చిట్లించింది. ఆ వ్యక్తిని ఎక్కడో ఎప్పుడో చూసినట్లనిపించింది.

అతనింకా నవ్వుతూనే వున్నాడు.

ప్రతిమకి ఇంకా గుర్తుకురాలేదు. "మీరు.....మీరు.....నువ్వు...."

అతను మళ్లీ పెద్దగా నవ్వాడు. "నేనే ప్రతిమా.. మురళిని"

"మురళీ?"

"అవును మురళినే. డిగ్రీలో నీ క్లాస్‌మేట్‌ని...." గుర్తు చేస్తూ అన్నాడు.

ప్రతిమ ముఖంలో ప్రసన్నత చోటు చేసుకుంది. "గుర్తొచ్చింది. మురళీ నువ్వా?" అస్సలు గుర్తుపట్టలేదు తెలుసా?" ఆశ్చర్యంగా అంది.

"అంటే, లావయ్యానా?"చిరునవ్వుతో అడిగాడు.

"కొంచెం లావయ్యావు. చాలా పెద్దాడిలా కనపడుతున్నావు."

బిగ్గరగా నవ్వి, "మరి వయసు కూడా పెరుగుతోందిగా?" అన్నాడు.

"నన్ను బాగానే గుర్తు పట్టావ్" అడిగింది.

"మరిచిపోతేగా? గుర్తుపట్టడానికి"

"అయితే..నేనింకా..." అడగబోయి ఆగిపోయింది. డిగ్రీ చదువుతున్న రోజుల్లో తనకి వచ్చిన ప్రేమలేఖల్లో మురళిది ఒకటి.

తననింకా మర్చిపోలేదన్నమాట. మెల్లిగా తనలో తనే సర్దుకుని మురళిని చూసింది.

బయటకు చూస్తున్నాడు మురళి.

"ఇప్పుడేం చేస్తున్నావ్?" అనడిగింది ప్రతిమ.

తల తిప్పి "లెక్చరర్‌గా చేస్తున్నాను, రాజమండ్రిలోనే"

"ఇక్కడేనా? మేం కూడా ఇక్కడే వుంటున్నాం"

"తెలుసు" అన్నాడు మురళి.

"తెలుసా?"నన్నెప్పుడైనా చూసావా?" ఆశ్చర్యంగా అడిగింది.

"చూస్తూనే వుంటాను"

"మరెప్పుడూ నన్ను పలకరించలేదే...?"

మురళి నవ్వి వూరుకున్నాడు కానీ, సమాధానం చెప్పలేదు. ప్రతిమకి కూడా ఏం మాట్లాడాలో తెలియక వూరుకుంది.

"ఇంతలో కాఫీ....కాఫీ..." అంటూ కాఫీ వెండర్ వచ్చాడు.

మురళి, అతన్ని పిలిచి, 'కాఫీ తాగుతావా?" అనడిగాడు ప్రతిమని.

తల అడ్డంగా వూపించి ప్రతిమ.

"నేను తాగుతాను" అని కాఫీ కప్పు తీసుకుని డబ్బులిచ్చాడు.

ప్రతిమ ఓరకంటితో అతన్నే గమనించసాగింది. కాలేజీ రోజుల్లో చాలా మౌనంగా వుండేవాడు. బాగా చదివేవాడు. అతనంటే గౌరవం వుండేది తనకి. అలాంటిది చాలా మంది ఇచ్చినట్లే అతను కూడా లవ్‌లెటర్ ఇచ్చేసరికి షాక్ తింది.

ఎందుకో అతని మీద కోపం తెచ్చుకోలేదు గానీ, ఏమీ సమాధానం చెప్పకుండా వుండిపోయింది. తర్వాత్తర్వాత అతను కూడా ఎప్పుడూ ఆ ప్రసక్తి తీసుకురాలేదు. పరీక్షలు అయిపోయిన ఆఖరి రోజు మాత్రం తనని ఒంటరిగా కలిసి చెప్పాడు. "నీకు తప్ప ఎవరికీ నా జీవితంలో ప్రవేశం లేదని." నవ్వుకుంది ప్రతిమ అతని ప్రేమావేశపు మాటలకు.

అలాంటిది ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు కనబడ్డాడు.

సడెన్‌గా ఏదో గుర్తొచ్చి అడిగింది. "అవునూ.... నన్ను చూసినప్పుడల్లా ఏదో అనేవాడివి ఏమిటది?"

మందహాసం చేశాడు. "మీ ఆడవాళ్లు చాలా విషయాలు మర్చిపోయినట్టుంటారు. నువ్వేంటి? నన్ను గుర్తు పట్టలేదు గానీ, నా మాట గుర్తుందేం?"

"అదంతేలే...నిజానికి నిన్ను చూసే దాకా గుర్తు రాలేదు. అదేదో అనేవాడివని" చెప్పింది.

"వద్దులే నవ్వుతావ్ ప్రతిమా!"

"నవ్వుకోడానికేగా పాత రోజులున్నది చెప్పు" తొందర చేసింది.

"వెన్నతో చేసిన బొమ్మ అనేవాడ్ని"

ఎర్రబడింది ప్రతిమ ముఖం. వెంటనే నవ్వొచ్చింది.

"ఎందుకు నవ్వుతున్నావో చెప్పవా?" అడిగాడు మురళి.

"ఏం లేదు గానీ, పెళ్లయ్యిందా?" అడిగింది.

"లేదు చేసుకోలేదు."

"ఎందుకని? నచ్చిన వాళ్లు దొరకలేదా?" నవ్వుతూ అడిగింది.

సూటిగా ఆమె కళ్లల్లోకి చూస్తూ అన్నాడు మురళి. "అదేంటి ప్రతిమా అలా అడుగుతావ్? ఆరోజే చెప్పాను కదా...నిన్ను తప్ప ఎవ్వర్నీ చేసుకోనని...."

ఊహించని సమాధానానికి ఉలిక్కిపడింది ప్రతిమ. ఏం మాట్లాడాలో అర్థం కాలేదు ఆమెకి. "నిజమా?" అని గొణిగింది.

"అవునూ....."

ఆ వయసులో ప్రేమలో విఫలమైన వాళ్లందరూ అన్నట్లే ఆవేశంతో అన్నాడనుకుంది గానీ, అతను అది ఆచరణలో పెడతాడని ఊహించలేకపోయింది. ఎందుకో అతడి వైపు చూడాలంటే ఇబ్బంది పడింది. కొద్ది సేపు ఆగిన తర్వాత అతనెంత మాములుగా వున్నాడో తాను కూడా అలాగే వుండడానికి ప్రయత్నిస్తూ "నాకు పెళ్లయింది. మా వారు డాక్టరు....."

మధ్యలోనే అన్నాడు. "మీ వారు డాక్టరని తెలుసు. నీ కిద్దరు పిల్లలని తెలుసు. ఒక బాబు, ఒక పాప, ప్రస్తుతం ఇద్దరూ వైజాగ్ హాస్టల్లో వుండి చదువుకుంటున్నారు" ఈ విషయాలన్నీ అతను కంఠతా పట్టినట్లు టకటకా చెబుతుంటే నిర్ఘాంతపోయింది ప్రతిమ.

బలవంతంగా గొంతు సర్దుకొని, "ఎలా....ఎలా..తెలుసు ఇవన్నీ?"

"చెబితే అపార్థం చేసుకుంటావ్ ప్రతిమా"

ఆలోచించి చెప్పింది. "అపార్థం చేసుకోను. ఫర్వాలేదు చెప్పు"

మృదువుగా నవ్వి అన్నాడు మురళి. "అప్పట్నుంచి నిన్ను మరిచిపోలేదు ప్రతిమా. నీ నీడలా నీ వెంటే వుంటూ వస్తున్నాను."

ఇది మరో షాక్ ప్రతిమకి. స్తబ్దుగా మాట్లాడకుండా చాలా సేపు వుండిపోయింది. మురళి మాత్రం కాఫీ పూర్తిగా తాగేసి గ్లాసు కిటికీ బయట పడేసి చేతులు కట్టుకుని వేగంగా కనుమరుగవుతున్న పొలాల వంక చూస్తున్నాడు.

ప్రతిమ నెమ్మదిగా తేరుకుని, "నువ్వు....నువ్వు చెప్పేది నిజమా? నేను నమ్మను"



## ఇలియానా తెలుగు పాఠాలు

ఇలియానా తెలుగే తన భవిష్యత్తు అన్న నిర్ధారణకు వచ్చేసినట్టుంది. ప్రస్తుతం ఒక తెలుగు టీచర్‌ని నియమించుకుని తెలుగు పాఠాలు నేర్చుకుంటుందట. కాస్త నెమ్మదించినా తెలుగులో ఇలియానా హవా ఇంకా తగ్గలేదనే చెప్పాలి. పెద్ద హీరోలు తమ ప్రక్కన ఆమె మరీ చిన్న పిల్లలా కనిపిస్తుందని సందేహించినా కుర్ర హీరోలు ఆమెతో నటించడానికి ఉత్సాహ పడుతున్నారు. అయితే ఆమెకు నటన రాదని, చెప్తున్న డైలాగుకు ఆమె మొహంలో కనిపించే భావానికి సంబంధం లేదని విమర్శలు వస్తుండటంతో ఆమె ఈ విషయంలో ఏదైనా చేయాలని నిశ్చయించుకుంది. అందులో భాగంగానే ప్రస్తుతం ఈ తెలుగు పాఠాలు. పైగా తన సహనటి శ్రియ, జెనీలియాలాగా ఆమెకు బాలీవుడ్ నుండి ఏ పిలుపూ అందకపోవటంతో తెలుగు సినీ రంగంలోనే తనకు భవిష్యత్తు ఉందని, ఏం సాధించినా ఇక్కడే సాధించాలనీ ఆమెకు పట్టుదల పెరిగినట్టుంది. అంతే కాదు, మరో నటి చార్మీ లాగా తన డబ్బింగ్ తనే చెప్పుకోవడానికీ ఆమె ఉత్సాహపడుతున్నట్టు వినికిడి.

మురళి నవ్వి, ''నిన్ను నమ్మమని నేను చెప్పలేదే''

''నీకింకా ఏం తెలుసో చెప్పు?''

తడుముకోకుండా చెప్పాడు మురళి. ఆమెకి ఎప్పుడు ఎక్కడ పెళ్లయింది? ప్రతిమ భర్త ప్రకాష్ మొదట ఎక్కడ ప్రాక్టీసు పెట్టాడో, తర్వాత స్వంత ఇల్లు కొనుక్కుని ఎక్కడికి మారారో పూసగుచ్చినట్లు చెప్పాడు.

శిలాప్రతిమలా వుండిపోయింది ప్రతిమ. తర్వాత బలహీనమైన కంఠంతో అడిగింది ''ఎందుకలా...ఎందుకు?''

''నీ ఆరాధకుడిగా నిన్ను ప్రమాదాల నుంచి కాపాడాలనే తపనే నీన వెంటే తిరిగేలా చేస్తోంది.''

''కాపాడ్డమా?....నేను బాగానే వున్నానుగా!''

''బావున్నావా? నిజం చెప్పు? అలా అయితే నిన్ను నువ్వు అంతం చేసుకోవాలనే ప్రయత్నం ఎందుకు చేశావ్?'' బాణంలా దూసుకు వచ్చింది మురళి ప్రశ్న.

చకితురాలై అడిగింది. ''నేనా? ఆత్మహత్యా?''

''అవును సరిగ్గా రెండేళ్ల క్రితం నీ భర్తతో మన స్పర్ధలు వచ్చి ఆయనింట్లో లేనప్పుడు ఆవేశంగా మధ్యాహ్నం పూట మీ పెరడులో వున్న బావిలో దూకబోయావు గుర్తుందా?''

ప్రతిమకి వెంటనే గుర్తొచ్చింది. అయితే, అది ఇతనికెలా తెలుసు?

ప్రశ్నార్థకంగా వున్న ఆమె ముఖాన్ని చూసి అతనే చెప్పాడు. ''అప్పుడు మీకు రెండిళ్ల అవతల వున్న సీతామహాలక్ష్మి నిన్ను ఆ ప్రయత్నం నుంచి ఆపింది. నిజానికి సీతామహాలక్ష్మికి, నీకు ఏవో కారణాల వల్ల మాటల్లేవు.''

ప్రతిమకి ఆ దృశ్యం కనపడింది. ఆరోజు సీతామహాలక్ష్మి రాకపోతే తను నిజంగానే బావిలో దూకేసేది. తనికిప్పటికీ అర్థం కాని విషయం! ఆ సమయంలో సీతామహాలక్ష్మి అక్కడికెందుకొచ్చింది? తను ఎన్ని సార్లు అడిగినా చెప్పలేదు.

మురళి అన్నాడు ''ఆ సీతామహాలక్ష్మిని పంపించింది నేనే''

నిర్విణ్ణురాలయ్యింది ప్రతిమ.

మురళి చెప్పసాగాడు. ''ఒకసారి నీ భర్త ప్రాక్టీసు పెట్టిన కొత్తల్లో, మీ హాస్పిటల్‌లో చిన్న పాప మరణించింది. నిజానికి ప్రకాష్ తప్పులేదు. అయినా దానికి నీ భర్త నిర్లక్ష్యమే కారణమంటూ ఓ వంద మంది జనం మిమ్మల్ని అల్లరి చేసి, నీ భర్తని రెండు లక్షలు నష్టపరిహారంగా ఇస్తేనే వదులుతాం అని గొడవ చేశారు.''

ఆ సంఘటన ఎప్పటికీ మరిచిపోలేదు ప్రతిమ. ఆ అవమానాన్ని తట్టుకోలేక నిద్రమాత్రలు కూడా మింగబోయింది.

మురళి ''కానీ...తెల్లారేసరికి ఆ జనమే ప్రకాష్‌కి తప్పు తమదేనని క్షమార్పణలు చెప్పి పాపను తీసుకెళ్లిపోయారు. ఆ గొడవను ఆపిందెవరు? నేనే.....''

విప్పారిన నేత్రాలతో చూసింది ప్రతిమ ''ఎలా...ఏం చేశావు?''



కోణంలోంచో...నీ కభ్యంతరం లేకపోతే చెప్పు.''

అయోమయంగా చూసిందతని వైపు. తనని పూర్తిగా చదివిన మాష్టారిలా కనపడ్డాడు.

మురళి రెట్టించాడు.

అనునయంగా అతను అడిగేసరికి, ఎన్నో ఏళ్ల తరబడి దాచుకున్న దుఃఖ దావాగ్ని బయటకు కన్నీళ్ల రూపంలో పొంగుకొచ్చింది. అతనో పరాయి పురుషుడన్న విషయం మరిచిపోయింది.

ముఖాన్ని చేతులతో కప్పుకుంది.

కంగారు పడ్డాడు మురళి. ''ప్రతిమా...ప్లీజ్....ఇది రైలు ఎవరైనా చూస్తారు.''

ప్రతిమ తనని తాను కంట్రోల్ చేసుకోసాగింది.

''ఇదిగో తీసుకో'' అని రుమాలిచ్చాడు మురళి.

## 'మర్మయోగి' కోసం త్రిషా పాట్లు

త్రిషా ఇప్పుడు పిడికిళ్ళు బిగించి 'హు... హా' అంటూ గాల్లో గుద్దులు కురిపిస్తోంది. కారణం? తన చిత్రం 'మర్మయోగి' చిత్రం కోసం మార్షల్ ఆర్ట్స్‌లో కనీస ప్రావీణ్యం సంపాదించమన్నాడట కమల్ హాసన్. ఫెర్ఫెక్షన్ కోసం కమల్ పడే తపన తెలిసిందే కదా. ఇప్పుడు త్రిషా 'పన్నెండు రోజుల్లో కుంగ్‌ఫూ' లాంటి శిక్షణ తీసుకోవడంలో నిమగ్నమై ఉంది. కుంగ్‌ఫూనే కాదు, కత్తి యుద్ధంలో కూడా శిక్షణ తీసుకుంటుందట. త్రిషాతో పాటు మరో హీరోయిన్‌గా శ్రియ నటిస్తోంది. వీళ్ళిద్దరికీ ఇప్పుడు మరో శిక్షణ కూడా కొనసాగుతోంది. సినిమా ప్రారంభమయ్యే లోపు ఇద్దర్నీ తమిళం బాగా నేర్చుకొమ్మన్నాడట కమల్. ప్రస్తుతం ఇద్దరూ ఆ ప్రయత్నంలో తలమునకలై ఉన్నారు. 'మర్మయోగి' షూటింగ్ సమయంలోనే ప్రేక్షకులలో మంచి ఆసక్తిని సంపాదించుకుంది. అయితే ఆశించిన నిధులు అందకపోవడంతో సినిమా నిర్మాణాన్ని తాత్కాలికంగా నిలిపివేశారన్న వదంతులూ వినిపిస్తున్నాయి.

''నిజం చెప్పాను వాళ్లకి. జబ్బు ముదిరాక డాక్టరు దగ్గరకు తీసుకెళ్లడం వాళ్లదే తప్పు అని అర్థమయ్యేటట్లు చెప్పాను. నా మాట విన్నారు.''

ప్రతిమ కళ్లు చెమర్చాయి.

''ఏయ్...ఏమిటిలా అయిపోయావ్?''

తెప్పరిల్లి కృతజ్ఞతగా అతని వైపు చూసి అంది. ''ఆ రోజు తలుచుకుంటే ఇప్పటికీ భయమేస్తుంది.''

''ఓకే...ఓకే..కూల్‌గా వుండు.''

ప్రతిమకి ఇంకా నమ్మశక్యం కావడం లేదు. ప్రేమించిన వ్యక్తి కోసం జీవితంలో మరో బంధం ఏర్పర్చుకోకుండా, అదృశ్యంగా ఒక సైనికుడిలా కాపు కాస్తున్నాడు.

ఒకప్పుడు అతి సాధారణంగా, సామాన్యంగా చూసిన వ్యక్తి ఇప్పుడు అద్భుతంగా కనపడుతున్నాడు. గర్వంగా అనిపించింది ఆమెకి.

''నీకు తెలియకుండా అనుక్షణం నిన్ను అనుసరిస్తూ వుండడం చాలా తప్పు అని నాకే ఒక్కొక్కసారి అనిపిస్తుంది.''

నిజమే కదా అనిపించింది ప్రతిమకి. కానీ అతని ప్రవర్తనతో తమని ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదు. అసలు అతను చెపితే కానీ తనకు తెలియదు అతను తన వెంటే వుంటున్నాడని.

పైకి మాత్రం ఏం మాట్లాడలేదు.

మురళి అన్నాడు. ''నువ్వెప్పుడు ఏం చేస్తున్నావో తెలుస్తోంది కానీ, ఎందుకు చేయాల్సి వచ్చిందో తెలియడం లేదు. ఒక్కటి మాత్రం అర్థమయింది. ఏదో వెల్తి నీ జీవితంలో. అది ఎందుకో, ఏ

వద్దన్నట్లుగా తల వూపి, బ్యాగులోంచి టవల్ తీసి ''ఇప్పుడే వస్తాను'' అని బాత్‌రూంలోకి వెళ్లింది.

వాష్ బేసిన్‌లో ముఖం శుభ్రంగా కడుక్కుని, టవల్‌తో తుడుచుకొని అద్దంలో చూసుకుంది. కళ్లు కొంచెం ఎర్రబడ్డాయి.

''ఏమయింది తనికి? అలా ఏడుపొచ్చింది'' అనుకుంది సిగ్గుగా.

అద్దంలో మరోసారి చూసింది. అక్కడక్కడా తెల్లవెంట్రుకలు కనపడ్డాయి. కళ్ల కింద పల్చగా నల్లటి చారలు....

ఈ ముఖాన్ని ఇంకా ఆరాధిస్తున్నాడా? టాయ్‌లెట్ లోంచి బయటకు వచ్చి అతనికి ఎదురుగా కూర్చుంది. అతడిని చూడాలంటే మొహమాట పడింది.

''ఇప్పుడు చెప్పు....ఏమిటీ నీ సమస్య?''

చప్పున తలెత్తి తత్తరపాటుగా ''సమస్యా'' ఏం లేదే?

చిన్నగా నవ్వాడు మురళి. ''ప్రతిమా...చితి, చింతా అని అంటారు. చితి వెలిగిస్తే ఎప్పుడో ఆరిపోతుంది. చింత మాత్రం ఆరకుండా నిన్ను అనుక్షణం దహిస్తుంది. నేను నీ శ్రేయోభిలాషినని అనుకుంటే చెప్పు. అది తెలుసుకోవడం కోసమే ఇప్పుడు నీతో ప్రయాణం చేస్తున్నాను.''

ఇక సందేహించలేదు ప్రతిమ. ''మాది పెద్దల కుదిర్చిన పెళ్లి. నీకు తెలుసుగా? నేను సంపన్నుల కుటుంబంలోంచి వచ్చినదాన్ని. వారిది సాదా సీదా కుటుంబమైనా ఆయనకి మంచి చదువుంది కదా

అని మా పెళ్లికి బాగా కట్నం ఇచ్చి చేసారు. ఆయన మెడిసిన్ పూర్తి అయిన తర్వాత కూడా స్వంతంగా ప్రాక్టీసు పెట్టిన కొత్తల్లో ఇబ్బందులు పడుతుంటే, మా నాన్న ఆర్థికంగానూ సహాయం చేసారు. అది నా భర్తలో ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్‌ను బాగా డెవలప్ చేసింది. కొంత మందికి సహాయం పొందిన వారి దగ్గర కృతజ్ఞతకి బదులు, ఒక రకమైన న్యూన్యతా భావం పెంచుకుంటారని ఎక్కడో చదివాను. సరిగ్గా అదే భావం నా భర్తలో కూడా పెరిగిపోయింది. నా మనసులో ఏం లేదు. నాకు జీవితం ముఖ్యం. అయినా, మా నుంచి సహాయం పొందడం వల్ల నేను ఆయన్ని అధిగమిస్తున్నానన్న భ్రమలో, ఒక మంచి స్థితి రాగానే నన్ను మా వాళ్లని కలవనివ్వకుండా కట్టుదిట్టం చేసారు.

ఇప్పుడు ఆయనో పెద్ద పేరున్న డాక్టర్. సహజంగా డాక్టరు దైవంతో సమానం అంటారు. అనూహ్యంగా సమాజంలో తన హోదా, మర్యాదా, గౌరవం అన్నీ పెరిగాయి. తన దగ్గరకు వచ్చే పేషెంట్లకి ఆయన దేవుడితో సమానం. తనతో మాట్లాడితేనే రోగాలు పోతాయంటారు. ఆయన భార్యగా నేను సంతోషించతగ్గ, గర్వించదగ్గ విషయమే. భర్తని ఆ పొజిషన్‌లో చూడాలని ఏ భార్యకు వుండదు? కానీ సమస్య ఇక్కడే మొదలయ్యింది.

''ఎలా?''

''ఒక్కసారిగా ఆయన స్టేటస్ ఊహించని విధంగా మారేసరికి, ఆయనలో మెల్లిగా ఇంకో మనిషి నిద్ర లేచాడు. ఇందాక చెప్పినట్లు గతంలో నేనేదో ఆయన్ని డామినేట్ చేస్తున్నానన్న భావంతో నాపై ద్వేషం పెంచుకున్నారు. ఆ ద్వేషం ఎలాంటిదంటే నేనేం చేసినా వెటకారమే. పొరపాటున ఆయనకి నచ్చని పని చేస్తే, ఆరోజు మహా ప్రళయమే!''

''ఉదాహరణకి ఒకటి చెప్పు''

ఒక్కనిమిషం ఆలోచించి చెప్పింది. ''ఆయన రోజూ ఇంటికి వచ్చేసరికి రాత్రి పదకొండవుతుంది. ఎంత ఆలస్యమైనా ఎదురు చూడాల్సిందే. పొరపాటున ఒక రోజు బాగా ఆకలేసి, తను రాకుండానే భోజనం చేసాను అంతే....''

''ఏమన్నారు?'' అడిగాడు మురళి.

''తను కష్టపడి పని చేసి సంపాదిస్తుంటే, తినడానికి తప్ప దేనికి పనికిరానని, తను లేకపోతే నాకిలాంటి గొప్ప జీవితం లేదని, ఆయన వల్లే నాకూ గౌరవం, మర్యాదా సంఘంలో పెరిగాయని, అలాంటిది తనకి ఇంట్లో ఏమాత్రం విలువ లేదని సూటిపోటి మాటలతో కడిగేశారు. ఆ మాటలకే చచ్చిపోవాలనిపిస్తుంది. కానీ, పిల్లలున్నారుగా, వాళ్ల ముందు కూడా అంటుంటారు. అసలు నన్ను భరించలేకపోతున్నారనిపిస్తుంది. నేనేం చేసానని? నాకీ శిక్ష? దాంతో నాక్కూడా పంతం పెరిగిపోయింది. రోజూ గొడవలు, ఆర్గ్యుమెంట్లు.

ఆయన ఎంత సేపు మెలకువగా వుంటే, నేను కూడా అంత సేపూ మెలకువగానే వుండాలి. మళ్లీ పొద్దున్నే లేవాలి. ఆయనకి పని చేస్తూ విశ్రాంతి లేదు. నాకు పని లేక విశ్రాంతి లేదు.

కాలం మారింది. పూర్వంలా లేరు పిల్లలు. ఏ విషయమైనా నిర్భయంగా చెప్పేస్తున్నారు. మా పిల్లలు కూడా చెప్పేశారు. ఇలాంటి వాతావరణం నుంచి దూరంగా పంపించెయ్యమని. అందుకే వైజాగ్ హాస్టల్లో వుండి చదువుకుంటున్నారు. వాళ్లు వెళ్లిపోయిన తర్వాత మరీ ఒంటరిని అయిపోయాను. పిల్లల్ని తలుచుకుంటే కడుపు తరుక్కుపోతుంది. వాళ్లని ఎంత బాధ పెడుతున్నాము? నాకంటూ ఎవరూ వుండకూడదు. ఆయన నోటికి భయపడి నా వాళ్లు ఎవ్వరూ మా ఇంటి ఛాయలకే రావడంలేదు. జీవితం దుర్భరంగా వుంది. ఆయన కోసం ఇంటికొచ్చే వాళ్లు మాత్రం, ''మీకేంటండి. డాక్టరుగారిలాంటి దేవుడే మీ భర్త అదృష్టమంటారు. నవ్వాలో, ఏడవాలో తెలియని స్థితి. తనతో మాట్లాడితేనే రోగాలు పోతాయంటారు. నాకు మాత్రం నా భర్త మాట్లాడుతుంటే కొత్తగా బిపి, డిప్రెషన్ రోగాలు వస్తున్నాయి'' అంటూ నవ్వింది.

మురళి కూడా నవ్వాడు.

''చాలా ఏళ్ల తర్వాత స్టేట్స్ నుంచి మా అక్క వచ్చిందని గొడవచేస్తే, వెళ్లడానికి ఒప్పుకున్నారు.''

మురళి ఆమెనే చూస్తున్నాడు.

''ఇప్పుడు చెప్పు. ఎలా వుంది నా స్టోరీ'' వేదనగా నవ్వి అడిగింది ప్రతిమ.

కొంచెం వెనక్కి వాలి, ''తీసేయాల్సింది ఏమీ లేదు కానీ, చాలా కుటుంబాల్లో ఇలాంటి సమస్యలు మామూలే'' తేలిగ్గా కొట్టిపారేశాడు.

దెబ్బతిన్నట్లు చూసింది ప్రతిమ. ''చాలా మందికి ఇలాంటి సమస్య వుండొచ్చు. కానీ వ్యక్తిగతంగా చూస్తే ఎవరిది వాళ్లకే పెద్దది'' కోపంగా అంది.

''సారీ..సారీ...ఇంకో గంటలో ఎవరి దారిన వాళ్లం పోతాం. నా మీద అనవసరంగా కోపం తెచ్చుకోకు ప్లీజ్'' బ్రతిమలాడే ధోరణితో అన్నాడు.

కుదుటపడింది ప్రతిమ ''సమస్య అడిగావు చెప్పాను'' అంది.

''సమస్యని మనం ఏ సైజ్‌లో చూస్తే, అంతే కనపడుతుంది. అందుకే చిన్న సమస్యని కొట్టిపారేశాను. కానీ నువ్వు చెప్పింది విన్న తరువాత మీ మధ్య ఒకటే లోపం కనపడుతోంది.''

''ఏమిటది.''

''ప్రేమ''

''ప్రేమా?''

''అవును, ప్రేమే. అదే లేదు మీ మధ్య. ప్రేమ లేని జీవితంలో జీవం లేదు. అదే అన్‌కండిషనల్‌గా వుండాలి. మీరు మీ వ్యక్తిత్వాలని ప్రేమించినట్లుగా అవతల వ్యక్తిని ప్రేమించట్లేదు. అందుకే దూరం పెరిగింది. ఆ దూరం మీ ఇద్దరితో మొదలై, ఇప్పుడు మీ పిల్లలతో కలిపి చివరకు నాలుగు స్తంభాలాటయ్యింది.

ఆలోచిస్తోంది ప్రతిమ. తాము అన్యోన్యంగా గడిపిన సందర్భాలున్నాయా అని.

''ఎదుటి వ్యక్తి మనసు తెలుసుకోవాలంటే తెలివి కావాలి. తెలుసుకున్న వాటిని మాత్రం జ్ఞానంతో పరిష్కరించుకోవాలి.''

''అంటే...''

''ముందిది చెప్పు. నువ్వు నీ భర్త నుంచి విడిపోవాలనుకుంటున్నావా?''

వెంటనే అంది ప్రతిమ. ''ఛ...ఛ...అటువంటి ఆలోచనే లేదు.''

''అయితే, వ్యక్తిగత అభిప్రాయాలకి విలువ ఇవ్వకుండా కలిసి ఆనందంగా వుండాలనే ఆలోచన ఎప్పుడూ నీ మనసు నిండా నింపుకోవాలి. అప్పుడే నువ్వూ, నీ భర్తా వేరు వేరు కాదు. ఒక్కటే అన్న ఆలోచన వస్తుంది. అదే జ్ఞానం.

''నాకుంటే సరిపోతుందా? అలా ఆయనకి కూడా అనిపించాలి కదా!''

''ఒప్పుకుంటాను. సమస్య ప్రకాష్ దగ్గర్నుంచే మొదలయ్యింది కాబట్టి అతని గురించి ఆలోచించక నువ్వు అతనికి అనుగుణంగా మారు.''

''ఎలా?''

''మారడం అంటే తప్పు నీదని కాదు. అతను నీ మీద ద్వేషం పెంచుకున్నాడు ఎందుకు? దానికి కూడా కారణం నువ్వే చెప్పావు. అతనికి ఆత్మన్యూనతా భావం వుందని. ఏం చేస్తే అతనికి ద్వేషం పోతుంది? అది ఆలోచించాలి.''

''అంటే నన్ను నేను తగ్గించుకోమన్నట్టా.''



## బెనజీర్ భుట్టోగా సుస్మితా సేన్

వెండి తెరపై కనుమరుగై, బుల్లితెరపై 'ఏక్ ఖిలాడీ ఏక్ హసీనా' అనే కార్యక్రమ వ్యాఖ్యాతగా ప్రత్యక్షమైన సుస్మితాసేన్ ఆ పాత్రను సమర్థవంతంగానే పోషిస్తోంది. సినిమాలు తగ్గించుకోవటానికి తన దత్త పుత్రిక రెనీతో ఎక్కువ సమయం గడపాలనుకోవడమే కారణమని ఆమె చెప్పింది. ఇప్పుడు చాన్నాళ్ళకు మరో సినిమా ఒప్పుకుంది. హత్యకు గురైన పాకిస్తాన్ అధ్యక్షురాలు బెనజీర్ భుట్టో పాత్రకు ఆమె ఎంపికైంది. పాకిస్తానీ నిర్మాతలు ఈమెకు ఈ పాత్రను ఆఫర్ చేశారట. ఈ పాత్ర పట్ల ఆమె చాలా ఉత్సాహంతో ఉంది. ఇంగ్లీషు, ఉర్దూలలో నిర్మితమవుతున్న ఈ సినిమా కోసం ప్రత్యేకంగా ఉర్దూ నేర్చుకుంటుందట. అంతేకాదు, బెనజీర్ భుట్టోకు సంబంధించిన జీవిత చరిత్రలు చదివి, ఆమె ఉపన్యాసాలు చదువుతోందట.



## ప్రేమలో ముమైత్

మన్మథ బాణం ఎప్పుడు ఎవరికి తగులుతుందో తెలియదు. తెలుగులో ఐటమ్ గర్ల్ స్థానానికే ఒక ప్రత్యేకత తీసుకు వచ్చిన ముమైత్ ఖాన్ ప్రస్తుతం ప్రేమలో పడిమునకలేస్తుందంటున్నారు సినీ జనం. తెరపై ఆమె నడుము మెలికలకు ముగ్ధులైపోయినవాళ్ళలో కమెడియన్ అలీ తమ్ముడు ఖయ్యూం కూడా ఉన్నాడు. అలీతో పాటు తరచూ షూటింగ్‌లకు హాజరవుతాడు ఖయ్యూం. అలాంటి సమయాల్లోనే ముమైత్‌తో పరిచయం అయిందట. ప్రస్తుతం టాలీవుడ్‌లో వెల్లువెత్తుతున్న వదంతుల ప్రకారం ప్రస్తుతం ఇద్దరూ తలమునకలయ్యే ప్రేమలో ఉన్నారట. అంతేకాదు, పెళ్ళి కూడా చేసుకోవాలనుకుంటున్నారట. అయితే ముమైత్ ముందు ఖయ్యూం నటుడిగా తన కంటూ ఒక స్థానాన్ని సంపాదించుకోవాలని ఆశిస్తోందట.

''తప్పు లేదు. మన జీవితాలు మారాలంటే ముందు మనం మారాలి. కనీసం మారినట్టుగా ప్రవర్తించు. మళ్లీ నువ్వు చెప్పిన మాటల్లో అతనిలో చాలా వ్యతిరేకతలు వున్నా మంచి గుణాలు కొన్ని వున్నాయి. ఇంట్లో ఎంత రాక్షసంగా వున్నా దాని ప్రభావం అతని వృత్తి మీద పడలేదు. అందుకే డాక్టరుగా మంచి పేరు సంపాదించుకున్నాడు. అంటే ఒకసారి నిశితంగా గమనించి చూడు. నీమీద చూపించే విముఖత కృత్రిమమైనదే. నువ్వు కొంత సాధన చేస్తే సాధ్యం అవుతుంది.''

ప్రతిమ శ్రద్ధగా వింటోంది.

మురళి తిరిగి అన్నాడు. ''అతని మానసిక బలహీనతలు తగ్గించడానికి నువ్వు డాక్టరులా సహనంగా వుండాలి. ఒక పేషెంటుని ఎంత ఓపిగ్గా భరిస్తాడో అంతే ఓపిగ్గా వుండాలి. అన్నీ అతనికి నచ్చినవే చెయ్యి. అతను నిన్ను ఏ విషయంలో ద్వేషిస్తున్నాడో దాని మూలాలు పరిశీలించి అతనికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా అతను కోరుకున్న విధంగా వుండు. అయితే, మొదట్లో నువ్వు నీ ప్రయత్నంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది. కష్టాలు వచ్చినంత వేగంగా పోవు. భవిష్యత్తులో ఆనందంగా వుండాలంటే, ఆ మాత్రం శ్రమ తప్పదు. ఇదంతా నీ కోసం కాదు. పిల్లల కోసం. మీరెలా వున్నా వాళ్లని బాధ పెట్టే హక్కు మీకు లేదు.''

''నువ్వు చెప్పినట్లు చేస్తే మారతారంటావా.'' ఆశగా అడిగింది ప్రతిమ.

''మొదట్లో నీ ప్రవర్తన అతన్ని తికమకపెడుతుంది. తర్వాత ఆలోచింపచేస్తుంది. మెల్లగా అతని ఆలోచనా దృక్పథం మారుతుంది. అతనికి రాను రాను నిన్ను ఏ మిషతో తిట్టడానికి ఆస్కారం కనపడదు. అప్పుడు కలుగుతుంది అతనిలో సంఘర్షణ. కొన్నాళ్లకి సందిగ్ధా, అసందిగ్ధావస్థల మధ్య పుడుతుంది జ్ఞానం. అదే ప్రేమ.

ఒకసారి అది మొదలయితే జీవితమంతా ఆనందమే. ఒక్కటి గుర్తు పెట్టుకో ప్రతిమా! నీ సామర్థ్యంతో హృదయాన్ని ఆలోచనలని బాధల్నుంచి దూరంగా వుంచితేనే అందమైన జీవితం నీ సొంతమవుతుంది.''

ప్రతిమ కళ్లల్లో ధైర్యం, గొప్ప వెలుగు ఆత్మవిశ్వాసం కనబడ్డాయి.

''థాంక్యూ మురళి. నీలాంటి ఆత్మీయుడు నా వెనకాల వున్నాడంటే నాకు చాలా గర్వంగా వుంది.''

చిరునవ్వు నవ్వాడు మురళి.

రైలు చాలా వేగం తగ్గి ప్లాట్‌ఫారం మీద ఆగుతోంది. వాళ్లు దిగాల్సిన స్టేషన్ వచ్చేసింది. ప్రతిమ ఉండబట్టలేక అంది. ''చాలా కాలం తరువాత కలిసిన నీతో, నా జీవితం గురించి చెప్పి, ఆయన్ని చులకన చేయలేదుకదా?'' సందేహంగా అడిగింది.

పెద్దగా నవ్వాడు మురళి. ''ఒక మామూలు స్త్రీలా మాట్లాడావు. భయపడకు. నువ్వు చెప్పింది నాకే. నీకు సంబంధించిన విషయాలు మాత్రం నాతోనే సమాధి అయిపోతాయే తప్ప బయటకురావు.''

రైలు ఆగింది.

ప్రతిమ లేచి నిలబడి తన బ్యాగు తీసుకొని సంకోచిస్తూ మళ్లీ అడిగింది. ''నీకు ఎప్పుడైనా, నువ్వు పెళ్లి చేసుకోలేదని, ఒంటరిగా ఫీల్ అయ్యావా?''

''లేదు..లేదు నేనెప్పుడూ అలా అనుకోలేదు. నా ప్రేమను ఎవరితో పంచుకోకుండా, నాతో పాటే వుంచుకుని రక్షించుకుంటున్నందుకు గర్వంగా వుంటుంది.''

***

దాదాపు రెండు నెలల తర్వాత...

సెల్‌ఫోన్ మోగితే, ఆన్ చేసి, ''హలో'' అన్నాడు మురళి.

''మురళి....నేను....ప్రతిమని''

''చెప్పు ప్రతిమా?ఎలా వున్నావు?''

''థాంక్యూ మురళి, నువ్వు చెప్పినట్లే చేశాను. ఇప్పుడు వారిలో అద్భుతమైన మార్పు నాకు ఆశ్చర్యంగా వుంది. చాలా హ్యాపీగా వున్నాం. ఇంకో గుడ్‌న్యూస్. ఏమిటంటే? మొన్న పండక్కి పిల్లలొచ్చారు. మమ్మల్ని చూసి సంతోషించారు. పరీక్షలయిపోగానే తిరిగి మాతో పాటే వుంటామన్నారు'' ఉద్వేగంగా చెప్పుకుపోతోంది ప్రతిమ.

''రిలాక్స్...రిలాక్స్...మరీ అంత ఎక్సయిట్ అవ్వకు'' అన్నాడు మురళి.

''లేదు మురళీ...ఎంత నరకం అనుభవించానో నీకు తెలియదు. అప్పుడిలాగా నువ్వు ఆరోజు కనపడి ఇలా చెప్పకపోతే....''

''నేను, చెప్పడం కన్నా నువ్వు అది ఆచరణలో పెట్టావు. అదే గొప్ప విషయం. చాలా మంది సమస్యల్లో మగ్గిపోతున్నప్పుడు సలహా అడుగుతారే తప్ప పాటించరు. నువ్వు అలా కాదు. నేను చెప్పిం దాంట్లో కొన్ని నచ్చి వుండకపోవచ్చు. అయినా ఎలాగైనా సంసారాన్ని నిలబెట్టుకోవలన్న తపనతో ఆచరించావు. సాధించావు. కంగ్రాట్స్. నాకు చాలా ఆనందంగా వుంది'' అన్నాడు మనస్ఫూర్తిగా.

''మరీ...మరీ....''

''ఫర్వాలేదు చెప్పు ప్రతిమా!''

''నీలాంటి మంచి మిత్రుడ్ని ఇంటికి పిలిచి అందరికి పరిచయం చెయ్యాలి కానీ, ప్రస్తుతం నేనున్న పరిస్థితుల్లో.....నువ్వు అర్థం చేసుకోవాలి'' మొహమాటంగా అంది.

నవ్వాడు మురళి. ''నేనేమి అనుకోను. నిన్ను అర్థం చేసుకున్నాను.''

''థాంక్స్...ఇంకో ప్రశ్న'' సంకోచిస్తూ అడిగింది.

''అడుగు''

''భవిష్యత్తులో ఎప్పుడైనా, ఏదైనా మళ్లీ సమస్య వస్తే నీ సహాయం వుంటుందిగా?''

''నీ జీవితం నిత్యం కళకళలాడుతూ వుండాలని కోరుకుంటున్నాను. మళ్లీ ఎలాంటి సమస్య రాకూడదనే అనుకుంటున్నాను. ఒకవేళ వచ్చినా, చెప్పానుగా? అప్పుడు, ఎప్పుడూ...నీ వెనుకేనేను.''

*